**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.11-09-2019న బుధవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/15- విజయవాడ నగరపాలక సంస్థ డా. కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్, 10 యం.జి.డి. ప్లాంట్, రామలింగేశ్వర్ నగర్ మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంపు సెట్లు దగ్గర వాటర్ SCADA సిస్టం, M/s.ఎప్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే నిర్వహించుట జరుగుచున్నది. వారి నిర్వహణ సంవత్సర కాలపరిమితి ది.01-12-2018 నుండి ది.30-09-2019తో ముగియనున్నది. కావున సదరు SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు మంచినీటి సరఫరాలో వాటరు SCADA సిస్టం మన రాష్ట్రములోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010 సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్స్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా హెడ్ వాటర్ వర్క్స్ నందు గల నాలుగు ప్లాంట్స్ (5 MGD, 8 MGD, 11 MGD మరియు 16 MGD) మరియు 10 MGD ప్లాంటు రామలింగేశ్వరనగర్ మరియు 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్స్ దగ్గర మరియు సర్కిల్-1, సర్కిల్-2, సర్కిల్-3 రిజర్వాయర్లకు సంబంధించిన మంచినీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచినీరు వృధాను నివారించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములలో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. కావున వాటర్ SCADA సిస్టం నిర్వహణ కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు వాటర్ SCADA సిస్టంను 12 నెలల కాలమునకు అనగా ది.01-10-2019 నుండి ది.30-09-2020 వరకు నిర్వహించుటకు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.57,03,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2019-20 బడ్జెట్ వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.E6-128023/2019)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.12, తేది.08-08-2019 నందు వాయిదా వేయడమైనది).

2/16- శ్రీ వి.వి.సీతారాములు, యస్.జి.టి, యం.పి.ఏ.పి. పాఠశాల, పెండ్యాల మండలం, కంచికచెర్ల, కృష్ణా జిల్లా నందు ది.09.06.2011 నుండి సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేయుచున్నారు.

ప్రస్తుతము వారి తండ్రి గారు అనారోగ్యముతో ఉన్నందున వారి ఆసుపత్రి అవసరాల రీత్యా వారు విజయవాడ నగరములో నివసించుట అనివార్యమైనది. కావున వారు జిల్లా పరిషత్ నుండి విజయవాడ కార్పోరేషన్ పరిధిలోని భవానీపురం పరిసర ప్రాంతాలలోని ఏదైనా పాఠశాలలో యస్.జి.టి గా బదిలీ చేయవలసినదిగా కోరుతున్నారు.

కావున వారిని పెండ్యాల మండలం, కంచికచెర్ల, కృష్ణా జిల్లా నుండి విజయవాడ నగరపాలక సంస్థకు మెడికల్ కేసు నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-127701/19)

3/17- శ్రీమతి ఆర్.ఎల్.ఎస్.ఎన్. పావని, వి.యం.సి. ఎలిమెంటరీ పాఠశాల, పటమటలంక, విజయవాడ, కృష్ణా జిల్లా నందు ది.01.06.2016 నుండి సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేయుచున్నారు మరియు వారి భర్త గారయిన శ్రీ శేఖర్ జూనియర్ అసిస్టెంట్ గా బంటుమిల్లి, కృష్ణా జిల్లా నందు పని చేయుచున్నారు.

మరియు మాకు 5 నెలల చిన్న పాప ఉన్నది. మా తల్లిదండ్రులు మచిలీపట్నంలో నివసిస్తున్నారు. కాబట్టి మా పాపను చూసుకోవడానికి నేను చాలా ఇబ్బంది పడుచున్నాను. నేను మచిలీపట్నం నుండి రావటానికి శారీరకంగా మరియు మానసికంగా చాల వేదన పడుచున్నాను. కావున మచిలీపట్నంలో ఉండవలసిన పరిస్థితి వచ్చియున్నది.

కావున తనను వి.యం.సి. ఎలిమెంటరీ పాఠశాల, పటమటలంక, విజయవాడ, కృష్ణా జిల్లా నుండి మచిలీపట్నం మునిసిపాలిటీకు స్పౌస్ కేసు నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీ చేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-147701/19)

4/18- In Vijayawada Municipal Corporation limits there are 59 Sanitary Divisions. Every day for attending the sanitary work i.e., sweeping, Door to Door Basket Collection, Segregation, Removal of silt waste from the side drains in 59 Sanitary Divisions, Night Sanitation in 3 (Three) Circle areas. De silting of drains in 3 (Three) Circle areas and also litter free work in 56 KM from Ramavarappadu Ring to Prakasam baarriage, MG Road, Karalmarx Road, Flyover & National High Way etc., conservancy articles are required as follows:

| Sl. No. | Name of the Item | Required No.of Conservancy Articles for (6 Months August 2019 to January 2020) | Quantity available in the P.H Stores as on 31-07-2019 | Requirement of Conservancy Articles for (6 Months August 2019 to January 2020) | Conservancy Articles Estimated cost Rs. | GST | Total Estimated cost Rs. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Coconut Broom Sticks (Kg) | 24400 | 995 | 23405 | 983010 | 0 | 983010 |
| 2 | 1 Kg Coconut palm outdoor broom (With 5Ft Stick) | 7000 | 0 | 7000 | 1050000 | 52500 | 1102500 |
| 3 | 1 Ft Coir Sweeping Brush with 5Ft Handle | 2000 | 0 | 2000 | 300000 | 18000 | 318000 |
| 4 | Long Handle Broom and Dustpan Set Combo | 50 | 0 | 50 | 137000 | 24660 | 161660 |
| 5 | Bana Sticks | 10000 | 0 | 10000 | 470000 | 23500 | 493500 |
| 6 | Big Drain Spades | 1770 | 978 | 792 | 114840 | 20671.20 | 135511.20 |
| 7 | Small Drain Spades | 1770 | 809 | 961 | 105710 | 19027.80 | 124737.80 |
| 8 | Single Teeth Danthies | 295 | 107 | 188 | 8460 | 1522.80 | 9982.80 |
| 9 | Four Teeth Danthies | 590 | 7 | 583 | 81620 | 14691.60 | 96311.60 |
| 10 | Iron Scrapers | 6200 | 65 | 6135 | 276075 | 49693.50 | 325768.50 |
| 11 | Sickle | 708 | 362 | 346 | 25950 | 0 | 25950 |
| 12 | Axe | 177 | 14 | 163 | 36675 | 0 | 36675 |
| 13 | Nuvan (ltrs) | 90 | 0 | 90 | 74250 | 13365 | 87615 |
| 14 | Scented Phynole (ltrs) | 600 | 0 | 600 | 27000 | 4860 | 31860 |
| 15 | Black Phynole(ltrs) | 180 | 0 | 180 | 10800 | 1944 | 12744 |
| 16 | Bleaching Powder (25 Kg bags) | 1065 | 0 | 1065 | 1118250 | 201285 | 1319535 |
| 17 | Lime Stone Powder (50Kg bags) | 1770 | 988 | 782 | 156400 | 7820 | 164220 |
| 18 | Aluminium Basins (1 Kg Weight Basins) | 1240 | 35 | 1205 | 409700 | 73746 | 483446 |
| 19 | Matka Knife | 354 | 0 | 354 | 88500 | 0 | 88500 |
| 20 | Acid (Ltrs) | 145 | 25 | 120 | 9000 | 1620 | 10620 |
| 21 | Palm Mats | 240 | 0 | 240 | 84000 | 15120 | 99120 |
| 22 | Yellow Colour P.P Woven Sacks | 7536 | 861 | 6675 | 160200 | 28836 | 189036 |
| 23 | Red Colour P.P Woven Sacks | 7536 | 220 | 7316 | 175584 | 31605.12 | 207189.12 |
| 24 | Blue Colour P.P Woven Sacks | 15072 | 0 | 15072 | 361728 | 65111.04 | 426839.04 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 25 | Hand Gloves | 25518 | 39 | 25479 | 1426824 | 71341.20 | 1498165.20 |
| 26 | Mouth Mask | 25518 | 493 | 25025 | 400400 | 20020 | 420420 |
| 27 | Radium Colour Reflective Jockets with VMC Logo | 3321 | 321 | 3000 | 540000 | 27000 | 567000 |
| | | | | **Grand Total** | **86,31,976** | **7,87,940.26** | **94,19,916.26** |

For purchase of 27 items of Conservancy Articles required for 6 months. In Vijayawada Municipal Corporation Public Health Stores which situated at purnanandampet vehicle depot the conservancy articles as per the list submitted by the Vijayawada Municipal Corporation Public Health Stores in- charges are very few and it is to completed within short period to attend Sanitation work the conservancy articles are to be procured immediately by inviting tenders through e-procurement by giving necessary paper publication for e-procurement of conservancy articles for 6 months are required. There is a budget provision of Rs.1.93 Crores for the year 2019-2020 under head e-procurement of conservancy articles for Public Health Section, Vijayawada Municipal Corporation.

Hence, an amount of Rs.94,19,916/- Lakhs only to be sanctioned and also for inviting tenders etc., for e-Procurement of the conservancy articles the connected be sent to the Chief Engineer, Vijayawada Municipal Corporation. A decision to be taken up in the matter.
(Rc.F1-112697/2019).

5/19- విజయవాడ సెంట్రల్ MLA గౌ॥ శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నందు పర్యటించి వివిధ డివిజన్ల నందలి రోడ్లు వర్షపు నీటితో బురద మయంగా ఉండుటవలన పాదచారులు మరియు వాహనదారులు సదరు రోడ్డు నందు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున ఈ విషయమును, సదరు రోడ్లను పరిశీలించి సత్వరమే సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, మరియు ఇతర అభివృద్ధి పనులు చేయుటకు గాను కమీషనరు గారికి ది.21.08.2019న తమ లెటరు ద్వారా తెలియపరిచినారు. ఈ విషయముపై కమీషనరు గారి అనుమతితో ఈ క్రింది పనులకు అంచనాలు తయారు చేయడమైనది. ఈ క్రింది తెలిపిన వివిధ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

కావున సదరు తెలిపిన పనులకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధులు లేదా గవర్నమెంట్ వారు విడుదల చేయబోవు Rs.50.00 Cr., వి.యం.సి. డెవలప్మెంట్ గ్రాంట్ (Head of Account:2217-05-191-11-07-310-319) నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing CC Road to Goparaju Ramachandra Rao Street from Nakkal Road to Dornakal Road, Katragadda vari street from Museum road to Besent road and Mudalapalli vari street from Katragaddavari street to Help hospital, Kallepalli vari street from Nakkala Road to Cherukupallivari street from Nakkala Road to Vishnu vardhana Rao street, Vishnu Vardhana rao Street, Congress Office Road and Govindarajulanaidu Street in 21st Division. | 76.10 |
| 2. | Providing BT Road with Hot mix process to 2nd cross road of Bharat matha temple road connecting to RR peta Sump Road and Providing BT Road with Hot mix process to Green park Road and connecting Road to RR peta in 52nd division. | 106.39 |

పైన తెలిపిన పనుల అంచనాలను ఆమోదము కోరుచూ ఈ ప్రొక్యూర్మెంట్ పద్ధతిన పై పనులను టెండర్లు పిలుచుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.No.E11-129874/2019).

6/20- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కేసులు హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ యం. మనోహర రెడ్డి, అడ్వకేట్ గారిని ఆంధ్రా రీజియన్ లోని మునిసిపాలిటీస్ మరియు మునిసిపల్ కార్పోరేషన్లకు (నెల్లూరు మరియు విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్లు మినహా) స్టాండింగ్ కౌన్సెల్ గా మూడు (3) సంవత్సరముల కాలము నియమించుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ. ఆర్ టి. నెం.201 లా (జి) డిపార్టుమెంటు, తేది.02-08-2019 ను జారీ చేసినారు.

స్టాండింగ్ కౌన్సెల్ గా ఛార్జ్ తీసుకొనిన నాటి నుండి మూడు (3) సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దు పరచుట ఏది ముందయితే అప్పటి వరకు నియమించినారు. జి.ఓ. ఆర్ టి. నెం.798 లా, తేది.02-05-2007 ప్రకారము అడ్వకేట్ ఫీజులు చెల్లించవలసి యున్నది.

జి.ఓ. ఆర్ టి. నెం.201 లా (జి) డిపార్టుమెంటు, తేది.02-08-2019 గల ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.L3-100011/2018)

7/21- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న ప్రధాన రహదారి యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి పూర్తిగా శిధిలమై ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకుగాను ప్రధాన రహదారి వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మరియు గౌరవ దేవాదాయ శాఖా మాత్యులు పర్యటన నందు ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించి రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రెయిన్ వరకు వెడల్పు చేసి సైడ్ మార్జిన్లతో,

పెవర్ బ్లాక్స్ తో నిర్మించవలసినదిగా కోరియున్నారు. దీని వలన పాదచారులకు ఫుట్ పాత్ గా ఉపయోగపడును.

కావున పైన తెలిపిన పనులకు అంచనాలను తయారుచేయుట జరిగినది. అందులకు అగు వ్యయము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌళిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి Head of Account : **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు ప్రతిపాదనలను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున ముందుగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing CC road to Jojinagar donka road east side 1st, 2nd, 3rd, 4th & 5th cross road, church road cross roads. East side adjacent to bypass road east side 1st main road in Sri Lakshmi nagar & Sai durganagar colony main road and 1st cross road near Jojinagar donka road & Canara Bank colony cross road in 29th division Circle-1 area. | 198.90 |
| 2 | Providing BT hot mix process and CC drain to connecting Brundavan colony road widening work from Byepass road Junction to Kabela Junction in Jojinagar donka road adjacent to reliance fresh from Bye pass road towards north in Circle-1 area. | 199.60 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-130165/2019)

8/22- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను ప్రధాన రహదారులను పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ తూర్పు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు ప్రధాన రహదారులను పునర్నిర్మించవలసినదిగా కోరియున్నారు. మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రెయిన్ వరకు వెడల్పు చేసి నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున పై తెలిపిన ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌలిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి హెడ్ అఫ్ ఎకౌంటు: **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు ప్రతిపాదనలను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున ముందుగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No | Name of Work | Est Amt in Rupees |
|---|---|---|
| 1 | Providing B.T. Road with Hot Mix Process to Kanaka Durga Nagar Main Road from Pantakaluva Road to Mahanadu Road in 2nd Division.<br>(Rc.EE3-130822/2019) | 74,25,000.00 |
| 2 | Providing B.T. Road with Hot Mix Process to Patamatalanka Main Road from Ramalayam to N.H Service Road in 13th Division.<br>(Rc.EE3-130824/2019) | 78,65,000.00 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3-130822/2019)

9/23- విజయవాడ నగరపాలక సంస్థలో రోడ్ గ్యాంగ్ మజ్దూర్ గా పనిచేసిన మద్దూరి రత్నం ది.01-04-2010 నుండి ఎటువంటి ముందస్తు సమాచారము లేకుండా విధులకు గైరుహాజరైనందులకు గాను సంజాయిషి కోరగా అనారోగ్య కారణముల వలన విధులకు హాజరుకాలేక పోయినానని తెలుపుతూ భవిష్యత్తులో ఇటువంటి తప్పులు చేసిన యెడల ఆఫీసు వారు గైకొను చర్యలకు బాధ్యత వహించగలనని తెలిపినందున క్రమశిక్షణా చర్యలకు లోబడి ది.11-08-2010 నుండి విధులలో చేరుటకు అనుమతిస్తూ క్రమశిక్షణా చర్యలలో భాగముగా ఆరోపణలు బనాయిస్తూ ది.20-08-2010న ఛార్జ్ మెమో జారీ చేయడమైనది.

తదుపరి అతను మరల ది.13-09-2010 నుండి విధులకు గైరుహాజరైన దరిమిలా ఆఫీస్ వారు జారీ చేసిన మెమోకు సమర్పించిన సంజాయిషీని పురస్కరించుకొని ది.08-04-2011 నుండి క్రమశిక్షణా చర్యలకు లోబడి విధులలో చేరుటకు అనుమతించడమైనది. మరలా అతను ది.19-06-2011 నుండి విధులకు గైరుహాజరైనందున క్రమశిక్షణా చర్యలకు లోబడి అతని అభ్యర్ధన మేరకు వెహికల్ డిపోలో ది.01-01-2012 నుండి విధులలో చేరుటకు అనుమతించిన పిదప అతను ది.11-01-2012న విధులలో చేరినారు. తదుపరి అతను మరలా ది.01-04-2012 నుండి విధులకు గైరుహాజరైనారు.

తరచుగా విధులకు గైరు హాజరైన విషయమై అతనిపై మోపబడిన ఆరోపణలపై విచారణ జరుపు నిమిత్తము వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ వారిని విచారణాధికారిగా నియమించడమైనది. ది.22-10-2014న గల రిపోర్ట్ నందు విచారణాధికారి వారు శ్రీ మద్దూరి రత్నం, ఆర్.జి.యం. పై మోపబడిన ఆరోపణలు రుజువైనట్లుగా నివేదించినందున సదరు నివేదిక నకలును శ్రీ మద్దూరి రత్నం, ఆర్.జి.యం. వారికి పంపుతూ ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల లిఖిత పూర్వకముగా సమర్పించవలసినదిగా ఆదేశించడమైనది. సదరు నోటిసును ది.29-09-2015న అందజేసినప్పటికీ విచారణా నివేదికపై ఎటువంటి అభ్యంతరములు తెలియజేసి ఉండలేదు.

శ్రీ మద్దూరి రత్నం, ఆర్.జి.యం. అనేక పర్యాయములు విధులకు గైరుహాజరైన సందర్భములలో అతనికి హెచ్చరికలు జారీ చేయుట మరియు పనిష్మెంట్ లను యిచ్చి మానవతా దృక్పథముతో విధులలో చేరుటకు అనుమతించినప్పటికీ తన ప్రవర్తన మార్చుకొనకుండా మరల మరలా విధులకు గైరుహాజరగుటను అలవాటుగా చేసుకున్నందుననూ మరియు చివరిగా ది.01-04-2012 నుండి ఎటువంటి సమాచారము లేకుండా గైరుహాజరులో కొనసాగుచున్నందున ఆంధ్రప్రదేశ్ ఫండమెంటల్ రూల్స్ లోని రూలు-18 “ఎ” ప్రకారము సంవత్సర కాలము పైబడి విధులకు గైరుహాజరైనందున మరియు ఆఫీసు క్రమశిక్షణను దృష్టిలో ఉంచుకొని, వారు ఉద్యోగమునకు రాజీనామా చేసినట్లుగా పరిగణిస్తూ ది.20-03-2016న ఉత్తర్వులు జారీచేయడమైనది. సదరు ఉత్తర్వులను వారు ది.22-05-2016న అందుకొనియున్నారు.

తదుపరి, సదరు మద్దూరి రత్నం ఉద్యోగమునకు రాజీనామా చేసినట్లుగా పరిగణిస్తూ జారీచేసిన ఉత్తర్వులను రద్దుపరచగోరుచూ హై కోర్ట్ నందు WP No.23076/2016 కేసును దాఖలు చేసి ఉపసంహరించుకొని ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నందు OA No.3838/2016 కేసును దాఖలు చేసి సదరు కేసును కూడా సంబంధిత అధికారికి అప్పీలు చేసుకొనుటకు ఉపసంహరించుకొనినారు. తదనంతరము విధులలో చేరుటకు అనుమతించవలసినదిగా కోరుతూ ప్రభుత్వము వారికి అభ్యర్థన సమర్పించిగా వారు విజయవాడ నగరపాలక సంస్థ వారికి మొదటి అప్పీలు చేసుకొనవలసినదిగా సూచిస్తూ, సదరు అప్పీలులో నిర్ణయముపై అసంతృప్తి ఉన్న యెడల ప్రభుత్వము వారికి 2వ అప్పీలు చేసుకొనవలసినదిగా సూచించిన మేరకు ది.05-11-2018న విధులలో చేరుటకు అనుమతించవలసినదిగా కోరుతూ విజయవాడ నగరపాలక సంస్థలో అప్పీలు సమర్పించినారు.

HMC యాక్టులోని 141- (4) రూలు ప్రకారము ఎవరేని ఉద్యోగిపై విధించిన పనిష్మెంట్ల విషయమై జారీచేయబడిన ఉత్తర్వులు అందిన మూడు నెలల లోపు కార్పోరేషన్ వారికి అప్పీలు చేసుకొనవచ్చును. కానీ, శ్రీ మద్దూరి రత్నం, తొలగించబడిన ఆర్.జి.యం. 2 సంవత్సరముల 5 నెలల తదుపరి తనను విధులలోనికి అనుమతించవలసినదిగా కోరుతూ అప్పీలు దాఖలు చేసినారు. వారు తమ అప్పీలు నందు ఎటువంటి నూతన విషయమును తెలుపకుండా తన గైరుహాజరును ఆఖరి తప్పుగా పరిగణించి ఉద్యోగం ఇప్పించవలసినదిగా కోరినారు.

అందుపై, శ్రీ మద్దూరి రత్నం, తొలగించబడిన ఆర్.జి.యం. యొక్క అప్పీలుపై నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు ప్రస్తావనను చదవడమైనది.
(Rc.C4-120727/2018 ENo-499549).

10/24- శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి వారి చారిటబుల్ ట్రస్టు వారు విజయవాడ కుమ్మరిపాలెం సెంటరు, రావిచెట్టు సెంటర్ వద్ద 1954వ సంవత్సరములో విజయవాడ కాపురస్తులు కోయిల్ కార్ గంగోజి, వారి భార్య మీరాబాయి గార్లచే "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడిని ప్రతిష్టించి యున్నారు. తదాది నుండి ఈ గుడిని శాశ్వత ధర్మకర్తల ద్వారా నిర్వహింపబడుతూ అనేక మంది భక్తులు నిత్యమూ దర్శించుకొనుటయే కాక పండుగలకు ప్రత్యేక ఉత్సవములను నిర్వహించుకొనుచూ అత్యంత భక్తి విశ్వాసాలతో పూజాదులు నిర్వహించుచున్నామని తెలియజేసియున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము శ్రీ కనకదుర్గమ్మ గుడి ప్రక్కన నిర్మించుచున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తము 2015వ సంవత్సరములో "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి విజయవాడ నగరపాలక సంస్థ వారిచే తొలగించబడినది. "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి యొక్క శాశ్వత ధర్మకర్త, అద్యక్షులైన శ్రీ మల్లంపల్లి శ్రీనివాసరావు గారు సదరు దేవాలయం పున:నిర్మాణమునకు గాను విజయవాడ నగరపాలక సంస్థ ఏరియాలోని భవానీపురం, ఆర్.టి.సి రోడ్డు ఈ సేవా కార్యాలయం వెనుక సమీప డోరు నెం. 1-4-289 ప్రక్కన మున్సిపల్ కార్పోరేషన్ వారికి సంబంధించిన షుమారు 50.00 చ.గ ల ఖాళీ స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి సదరు భూ సేకరణ అంశముపై రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు, విజయవాడ వారి రిపోర్టు ననుసరించి "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి ఆర్ ఎస్.నెం. 387/23A1c1A2 నందు రెవెన్యూ వార్డు నెం.1, బ్లాకు నెం.7 నందు ఎంక్రోచ్మెంటుగా వున్న 10.72 చ.మీ అనగా 12.82 చ.గ. స్థలమును కనకదుర్గ ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణము కొరకు సేకరించినట్లుగా ఆర్.సి.బి3/985/2015, ది.31-05-2018 ద్వారా తెలియజేసియున్నారు.

అందుపై టౌన్ సర్వేయరు గారి రిమార్కుల యందు సదరు స్థలము విద్యాధరపురంలోని రెవెన్యూ వార్డు నెం-1, బ్లాకు నెం-7, ఎన్.టి.ఎస్ నెం.379 నందు మున్సిపల్ బంగ్లా పెంకుటిల్లు నందు కొంత భాగము శ్రీ కనకదుర్గా ఫ్లై-ఓవర్ నిర్మాణములో తీసుకోగా మిగిలి వున్న స్థలములో 25.00 చ.గ స్థలము "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడికి ప్రతిపాదించవచ్చునని తెలియజేసియున్నారు.

అందుపై ది.26-08-2019న గల కమీషనరు గారి ఉత్తర్వుల ప్రకారము "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి ధర్మ కర్తల సంఘమునకు రెవెన్యూ వార్డు నెం.1, బ్లాకు నెం.7 నందు ఎంక్రోచ్మెంటుగా వున్న 10.72 చ.మీ అనగా 12.82 చ.గ. స్థలమును కనకదుర్గ ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణము కొరకు సేకరించిన స్థలమునకు బదులుగా మున్సిపల్ బంగ్లా పెంకుటిల్లు నందు మిగిలివున్న స్థలము నుండి 10.86 చ.మీ లేదా 13.00 చ.గ స్థలమును కేటాయించు విషయము నందు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-125591/2018)

11/25- విజయవాడ నగరపాలక సంస్థ అజిత్ సింగ్ నగర్ నందు గల చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్ ను తయారు చేయు కర్మాగారములు కొన్ని సంవత్సరముల నుండి పని చేయక పోవడంవలన సదరు ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతము నందు సుమారు 2.50 లక్షల టన్నుల చెత్త వ్యర్థములు 3మీ. నుండి 5మీ.ల ఎత్తుకు పెద్ద పెద్ద గుట్టలుగా ఏర్పడి రమారమి 32 ఎకరముల విస్తీర్ణంలో వ్యాపించి వున్నవని అంచనా వేయుట జరిగినది. తదుపరి వ్యర్థముల నుండి వచ్చు మీథేన్ గ్యాస్ వలన తరచుగా సదరు ప్రాంతమంతా పొగ మరియు మంటలు వ్యాపించుట వలన చుట్టుపక్కల నివసించు ప్రాంత ప్రజలకు తీవ్ర అసౌకర్యములు మరియు అనారోగ్యములు కలుగుచున్నవి.

పైన పేర్కొన్న సమస్యను శాశ్వతముగా పరిష్కరించు భాగములో చర్యలు చేపట్టుటకు గాను గౌరవ కౌన్సిల్ వారు ఎక్సెల్ ప్లాంట్ నందు నిల్వ ఉన్న చెత్త వ్యర్థములను MSW రూల్స్ ప్రకారము బయో మైనింగ్ పద్దతి ద్వారా శాస్త్రియముగా తొలగించుటకు, సదరు పనిని చేయుటకు గాను సి.ఆర్.నెం.559, తేది:21-02-2017 మరియు సి.ఆర్.నెం.08, తేది: 11-04-2018 ప్రకారము ఆమోదము ఇచ్చియున్నారు.

తదుపరి సదరు పని చేయుటకు RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్) పద్దతి పై ఆన్ లైన్ ద్వారా టెండర్ పిలువగా M/s. Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode వారు చెత్త వ్యర్థములను బయో మైనింగ్ పద్దతి ద్వారా శాస్త్రియముగా తొలగించుటకు మెట్రిక్ టన్నుకు రూ.842/- ల చొప్పున రేటును కోట్ చేసినారు. 2.50 లక్షల టన్నుల చెత్త వ్యర్థములు తొలగించు పని చేపట్టినారు. రాష్ట్ర ప్రభుత్వము వారు కూడా G.O.Rt. No: 890, తేది.18-09-2018 MA & UD Dept., ప్రకారము సదరు పని చేపట్టుటకు పరిపాలన ఆమోదము ఇచ్చియున్నారు.

తదుపరి తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం ఉన్న పాత డంప్ యార్డులో చెత్త మొత్తం 1) 32.10 ఎకరాలు, 2) 2.21 ఎకరాలు, 3) 10.00 ఎకరాల మొత్తం 44.31 ఎకరాలు. 2.8 లక్షల టన్నులను 27.83 ఎకరాల పరిధిలో పూర్తిగా క్లియర్ చేసి, 8.09 ఎకరాలను భూస్థాయి వరకు క్లియర్ చేశారు. క్లియర్ చేయబడిన సైట్ యొక్క కొంత భాగాన్ని విండ్రో కంపోస్టింగ్ యూనిట్ & MRF సౌకర్యం కేంద్రంగా ఉపయోగిస్తున్నారు.

ఎ.పి స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఐ.టి & సి డిపార్ట్మెంట్, విజయవాడ వారు మొత్తము 44.31 ఎకరాలలో 23.26 ఎకరాలలో అక్కడక్కడ 5 మీటర్ల ఎత్తు వరకు మరియు భూగర్భ స్థాయి చెత్త కంటే 1 అడుగు లోతు వరకు ఉన్న చెత్త 55,830.31 టన్నులుగా ఉన్నదని నివేదిక ఇచ్చియున్నారు.

55,830.31 టన్నుల చెత్త ఇప్పటికే ఉన్న డంప్ సైట్ వద్ద సుమారు 23.26 ఎకరాల విస్తీర్ణంలో అందుబాటులో ఉన్నటువంటి చెత్తను ఇంతకుపూర్వము ఆమోదము పొందిన రేటు ఒక్క టన్నుకు రూ.842/- రూపాయలతో అంచనా తయారు చేయగా మొత్తము విలువ రూ.4,73,20,000/-లు (ప్రస్తుత SWM నిబంధనల ప్రకారం GST కి మినహాయింపు)గా వచ్చియున్నది.

SWM పనులకు జీఎస్టీ మినహాయింపు కారణంగా అసలు పరిపాలనా మంజూరులో రూ.24.95 Crs లో రూ.3.76 Crs మిగిలి ఉన్నది. ప్రస్తుతము అంచనా విలువ రూ.4,73,20,000/-లకు మిగులు రూ.3,76,00,000/-లు ఉన్నది కావున అదనపు రూ.97,20,000/- కావలసి యున్నది.

కావున ఈ పని నిమిత్తము అగు మొత్తము రూ.97,20,000/-లు పరిపాలన అనుమతి కోరుతూ, ఈ వ్యయమును Solid Waste Management / ఇతర గ్రాంట్ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు సదరు పనిని M/s. Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode వారి ద్వారా పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఆమోదము కోరుతూ వ్రాసిన ప్రియంబుల్ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(ఆర్.సి. సిఇ – 132462/2017)

12/26- విజయవాడ నగరపాలక సంస్థలో గల పబ్లిక్, కమ్యూనిటీ మరియు మోడరన్ స్కూల్ టాయిలెట్స్ – 44 No.s (పట్టిక జతపరచడమైనది)ను నిర్వహించుటకు **RFP** పిలవడమైనది. 44 No.s టాయిలెట్స్ నిర్వహణకు M/s Honey Facilities Services, Guntur, వారిని QCBS పద్దతిలో ఎంపికచేయుట జరిగినది. వారు **RFP** ప్రకారము దశలవారిగా 14 నెలల పాటు వారి విధులను నిర్వర్తించియున్నారు దీనికి గాను పబ్లిక్, కమ్యూనిటీ మరియు మోడరన్ స్కూల్ టాయిలెట్స్ నిర్వహణకు ఒక్కొక్క ప్రదేశానికి గాను రూ|| 11,000/- చప్పున 44 No.s కు చేలించవలసిన మొత్తము **రూ||** 67,76,000/- లను **(**అనగా 14X44X11,000 = 67,76,000/-) నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుంచి కేటాయించుటకు అనుమతి ఈ 14 నెలల కాలమునకు నిర్వాహకుని ద్వారా వసూలు చేయబడి, కార్పొరేషన్ కు చెల్లించిన మొత్తము రూ.7,08,000/- మరియు **RFP** గడువు

పూర్తి అయినందున మరల ప్రస్తుతము 12 నెలలకు గాను Rc.CE-125606/2018, Dt.28-08-2019 ప్రకారము **RFP** పిలవడమైనది.

**RFP** ప్రకారము టాయిలెట్స్ నిర్వహించుటకు ఈ క్రింద విధముగా ప్రతిపాదించటమైనది.

| **Sl. No.** | **టాయిలెట్స్** | **No's** | **నెలకు మొత్తము** | **కార్పొరేషన్ వారిచే చెల్లించు మొత్తము** | **రిమార్కులు** |
|---|---|---|---|---|---|
| 1 | కమ్యూనిటీ టాయిలెట్స్- 24X7 | 12 | రూ॥ 11,000/- | 12X11,000= రూ॥ 1,32,000/- | |
| 2 | మోడరన్ స్కూల్ టాయిలెట్స్- రోజుకు 3 సార్లు శుభ్రము చేయుట | 12 | రూ॥ 3,000/- | 12X3,000= రూ॥ 36,000/- | |
| 3 | పబ్లిక్ టాయిలెట్స్ - 24X7 | 20 | - | - | నిర్వాహకునిచే ప్రతి వినియోగదారుని నుండి రు. 5/- చొప్పున వసూలు చేసుకుని కొంత వాటాను కార్పొరేషన్ వారికి చెల్లించవలేను |

వీటిలో పబ్లిక్ టాయిలెట్స్ - 20 No's నిర్వహించినందుకు గాను వారికి వచ్చిన ఆదాయము లో కొంత భాగమును నగరపాలక సంస్థకు చెల్లించవలసియున్నది.

టాయిలెట్స్ నిర్వహణకు అవసర నిభందనలు :

1. ఏజెన్సీ వారు **8** గంటలకు ఒక షిఫ్టుగా పరిగణించి అవసరమగు సిబ్బందిని నియమించి టాయిలెట్స్ పరిశుభ్రతను నిభంధనల కు పాటించవలెను అన్ని సెలవు దినములలో కూడా ఈ పద్ధతిని పాటించవలెను.
2. టాయిలెట్స్ పరిసర ప్రాంతములలో ఎవరు బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ఏజెన్సీ వారు బాధ్యత వహించవలెను
3. టాయిలెట్స్ నిర్మాణముకు ఏదైనా రిపేర్లు సంభవించిన యెడల ఏజెన్సీ వారు ఆ రిపేర్లు చేసి నిర్మణమును కాపాడగలరు
4. టాయిలెట్స్ నిర్వహణ నగరపాలక సంస్థ అధికారులు అనగా S.I/ S.O/AMOH రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించెదరు ఆ సమయమున ఏదైనా నిర్వహణ లోపము గుర్తించిన యెడల ఆ తప్పును తప్పనిసరిగా ఏజెన్సీ వారు సరిచేసుకోవలెను
5. నిర్వహణ లోపముల యందు నిర్లక్షము వహించిన యెడల ఏజెన్సీ నోటిసు ఇచ్చుట జరుగును.

**అపరాధ రుసుము:**

టాయిలెట్స్ నిర్వహణ నిబంధనల మేరకు లేని యెడల ఈ క్రింది అపరాధ రుసుములను నిర్వాహకులచే నగరపాలక సంస్థకు చెల్లించవలెను

| | | |
|---|---|---|
| 1 | పరిశుభ్రత పాటించని యెడల | రూ. 100/- ఒక దినమునకు |
| 2 | వినియోగదారుని నుండి పిర్యాదు | రూ. 500/- ఒక్క ఫిర్యాదునకు |
| 3 | తనిఖీ అధికారుల నివేదిక సరిగా లేని యెడల | రూ. 500/- ఒక దినమునకు |

కావున

1) 14 నెలల టాయిలెట్స్ నిర్వహణ చేపట్టిన M/s Honey Facilities Services, Guntur వారికి చెల్లించవలసిన నిధులను నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి కేటాయించుటకు అనుమతి కొరకు

2) రాబోవు 12 నెలల టాయిలెట్స్ నిర్వహణ కొరకు అవసరమగు మొత్తము రూ. 20,16,000/-లను నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి కేటాయింపునకు పాలకపరమైన అనుమతి కొరకు

పై రెండు విషయములను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-125606/2018)

13/27- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 57.66 ఎకరముల విస్తీర్ణము గల భూమిని సంవత్సరమునకు లీజు అద్దె రూ.3,00,000/-లు చెల్లించునట్లు, రూ.13.50 కోట్లు వెచ్చించి సదరు భూమి మొత్తమును ఈ క్రింద తెలియజేయబడిన అంశములతో అభివృద్ధిపరచి నగర పౌరులకు వినోదమును అందించుటకు సిబార్ అమ్యూజ్మెంట్ పార్క్ లిమిటెడ్ వారికి 20 సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ మరియు లీజు ఒప్పందమును ఎగ్జిక్యూట్ చేయడమైనది. లీజుదారులు అభివృద్ధి పరచవలసిన అంశములు 1) Water park 2) Village park 3) Amusement park 4) Artificial Volcano 5) A central tower and 6 Amphi theatre.

సదరు అభివృద్ధి పరచుటకు గాను లీజును ది.01-04-2000 నుండి ది.31-03-2020 వరకు 20 సంవత్సరములకు గాను లీజుకు ఇచ్చినప్పటికీ, లీజు ప్రారంభమైన తేదీ నుండి నేటి వరకు అగ్రిమెంట్ షరతుల మేరకు ఏ విధమైన అభివృద్ధి చేయకుండా ఉండటమే కాక తరచుగా లీజు అద్దె, కాంపెన్సేషన్, రాయల్టీ, పెనాల్టీ, సేవా పన్ను / GST వగైరాలు దీర్ఘకాలికముగా బకాయి పడుట కారణముగా 2007లో చట్టపరముగా ఖాళీ చేయించుటకు O.S.No.72/2007 ద్వారా చర్యలు తీసుకొనుట ప్రారంభించగా సదరు O.S. పెండింగ్ లో ఉండగా అద్దె బకాయిలు మాత్రమే చెల్లించినందున O.S. డిస్మిస్ చేయబడినది. కానీ బకాయి

పడిన కాలమునకు చెల్లించవలసిన అపరాధ రుసుము మరియు ప్రభుత్వము వారికి చెల్లించవలసిన సేవాపన్ను / GST వగైరాలతో పెరశి రూ.38,23,808/-లు బకాయి ఉన్నందున ఆఫీసు సిబ్బంది ఎన్నిసార్లు అడిగినా స్పందించి యుండలేదు.

అంతేకాక లీజుదారులకు కేటాయించిన 57.66 ఎకరములు విస్తీర్ణము గల భూమిలో షుమారు 50 ఎకరముల విస్తీర్ణములో ఏ విధమైన అభివృద్ధి చేయక నిర్వహణ లోపము మరియు వర్షాల కారణముగా ఏర్పడిన నీటి గుంటలు, చెట్లు మరియు పొదల వలన దోమల అభివృద్ధికి నిలయముగా మారటమే గాక అనేక అంటు వ్యాధులకు కారణమగుచున్నందున పరిసర ప్రజానీకము నుండి అనేక ఫిర్యాదులు అందుచున్నవి. ఇట్టి పరిస్థితులలో దాదాపు 4 లక్షల జనాభా నివసించుచున్న సమీప ప్రాంతములో మరియు దిగువ, మధ్య తరగతి ప్రజల నివాస ప్రాంతమైనందున అచ్చట ఒక ఆహ్లాదకరమైన పార్కు అభివృద్ధి చేయవలసినదిగా ప్రజల నుండి అనేక అభ్యర్ధనలు వచ్చుచున్నవి. ప్రజల ఆహ్లాదము మరియు వినోదము కొరకు అభివృద్ధి చేయ తలపెట్టిన M/s. Sibar media and Entertainment Ltd., (Formerly sibar Amusement park Ltd.,) విఫలమై ప్రజా సౌకర్యము మరియు ప్రజారోగ్యమునకు భంగకరముగా సదరు ప్రాంతము పరిణమించినందున సదరు లీజును రద్దుపరచి లీజు ప్రాంగణము స్వాధీనపరచుకొని నగర స్థాయి పార్కు అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత కలదు.

పై విషయముల దృష్ట్యా అభివృద్ధి పరచబడని లీజు స్థలము కారణముగా ప్రజారోగ్యమునకు భంగకరముగా మారియున్నందున సదరు లీజు రద్దుపరచి ప్రజా సౌకర్యము మరియు ప్రజారోగ్యము దృష్ట్యా సదరు స్థలము స్వాధీనము చేసుకొనుటకు చర్యలు తీసుకొనుటకు గాను ది.01-08-2019న శ్రీయుత స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ గారి అనుమతి పొంది ది.02-08-2019న అప్పటికే బకాయి పడియున్న రూ.38,23,808/-లు చెల్లించవలసినదిగా ఆదేశిస్తూ సంజాయిషీ నోటిసు జారీ చేయటమైనది.

సదరు నోటీసుకు ఏ విధమైన సంజాయిషీ సమర్పించక మరియు తెలియచేసిన బకాయిలను చెల్లించనందున ది.16-08-2019న సదరు లీజును రద్దుపరచుచూ మరియు లీజు ప్రాంగణమును స్వాధీనము చేసుకొనుటకు ఉత్తర్వులు జారీ చేయటమైనది. సదరు ఉత్తర్వులు అందిన పిదప ది.17-08-2019న సదరు లీజుదారుడు ఉత్తర్వులను రద్దు చేయవలసినదిగాను మరియు సదరు లీజు నందు వారు చాలా నష్ట పోయినట్లుగాను తెలియచేస్తూ అర్జీని దాఖలు చేసిన మీదట సదరు అర్జీని పరిగణన లోనికి తీసుకొని లీజుదారునికి ఆదాయము సమకూరుచున్న జల క్రీడా ప్రాంగణమును వారి ఆధీనములోనే ఉంచుటకు మిగిలిన అభివృద్ధి పరచని భాగమును టౌన్ సర్వేయర్ తో సర్వే చేసి స్వాధీనము చేసుకుంటామని ది.17-08-2019న రివైజ్డు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సదరు లీజు కాలము 20 సంవత్సరముల కాలపరిమితి ది.31-03-2020 నాటికి పూర్తి అగుచున్నందున మరియు సదరు ప్రాంగణమునకు లీజుదారునకు ఆదాయము సమకూరుచున్న వసతులను లీజుదారునికే ది.31-03-2020 వరకు కొనసాగించుచూ మిగిలిన అభివృద్ధిపరచని భాగమును స్వాధీనము చేసుకొనుటకు గాను నిర్ణయము చేసి ది.19-08-2019న సదరు లీజు ప్రాంగణమును సర్వే నిర్వహించి పంచనామా ద్వారా ఆయా స్థలములను గుర్తిస్తూ అభివృద్ధిపరచబడని Ac.42.33 లను స్వాధీనపరచుకొని లీజుదారునకు ఆదాయము సమకూరుస్తున్న Ac.4.32 లను జలక్రీడా ప్రాంగణమును వారి ఆధీనములోనే ఉంచుటకు Ac.0.90 రహదారి స్థలమును కామన్ గా వాడుకొనుటకు నిర్ణయిస్తూ చర్యలు తీసుకొనబడి అదే విధముగా పంచనామా నివేదిక నకలును జత పరుస్తూ లీజుదారునకు Charge Transfer Certificate లను కూడా జారీ చేయడమైనది.

కనుక పై విషయమై ప్రజారోగ్యము మరియు ప్రజా సంక్షేమం దృష్ట్యా అభివృద్ధి పరచబడని Ac.52.33 ల స్థలమును తిరిగి స్వాధీనము చేసుకొనుటకు గాను ఆఫీసు వారి చర్యలను Ratification నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-10846/2000)

14/28- విజయవాడ నగరములో అత్యధిక ఘన వ్యర్థ ఉత్పత్తి కేంద్రాలుగా 23 హోటల్స్, రైతు బజార్ మరియు మార్కెట్లను గుర్తించడమైనది. ఆయా హోటల్స్ ఒక్కొక్క దాని యందు అత్యధికముగా తడి మరియు పొడి చెత్త రోజుకు 135 కే.జి. లు మరియు మార్కెట్లు, రైతు బజార్ల నుండి రోజుకు గరిష్టముగా 6 టన్నుల వరకు ఘన వ్యర్థాలు ఉత్పత్తి అగుచున్నవి.

మునిసిపల్ సాలిడ్ వేస్ట్ (MSW) రూల్స్ / 2016 ప్రకారముగా శాస్త్రీయ పద్ధతిలో ఆయా ఘన వ్యర్థాలను నిర్వహించవలసియున్నది. కానీ, ఆ విధముగా హోటల్స్ యాజమాన్యం వారు నిర్వహించనందున పట్టణ ప్రజానీక జీవన ప్రమాణాలు తగ్గిపోవుటయే కాక ప్రజా జీవనానికి ఇబ్బందికరముగా తయారైనది మరియు పర్యావరణము కూడా కలుషితమగుచున్నది. ఇట్టి అధిక ఘన వ్యర్థ ఉత్పత్తిదారులు వారి ఘన వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించుటకు వివిధ ఏజెన్సీల వారు నమోదు అగుటకు (Empanelment of Agencies) సదరు రిజిస్ట్రేషన్ కొరకు ఎక్స్ ప్రేషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (EOI) ద్వారా ఆసక్తి గల ఏజెన్సీలను పిలుచుటకు మరియు సదరు అధిక ఘన వ్యర్థ ఉత్పత్తిదారులే స్వచ్ఛందముగా సదరు నిర్వహణా వ్యయము భరించునట్లు ప్రతిపాదనను కౌన్సిల్ వారి అనుమతి కొరకు ఉంచడమైనది.

(Rc.F2-140817/2017)

15/29- విజయవాడ నగరములో ప్లాస్టిక్ వ్యర్ధాల నిర్మూలనలో భాగముగా ప్లాస్టిక్ బాటిల్స్ ను రీ-సైక్లింగ్ చేయుటకు నగరములోని వివిధ ప్రాంతములలో 10 నెంబర్ల రివర్సు వెండింగ్ మెషిన్లు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయడమైనది. ఈ 10 నెంబర్ల రివర్సు వెండింగ్ మెషిన్ల ఏర్పాటుకు అగు ఖర్చును **పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్** వారు **సి.యస్.ఆర్ గ్రాంటుగా** మంజూరు చేయుటకు అంగీకరించటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టబోవు ఈ కార్యక్రమం ద్వారా నగర ప్రజల జీవన శైలిలో మార్పులు తెచ్చుటకు, నాణ్యమైన ప్రజా జీవనము కల్పించుట ముఖ్యోద్దేశ్యము. ప్రస్తుతము నగరములో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగము నిషేధించడమైనది. ఈ క్రమములో రివర్సు వెండింగ్ మెషిన్లు ఏర్పాటుకు షుమారు రూ.82,00,000/-లు 4 సంవత్సరముల నిర్వహణ మరియు జి.యస్.టి (GST)తో కలిపి అగునని అంచనాలు వేయడమైనది.

కావున విజయవాడ నగరములో వివిధ ప్రాంతములలో ప్లాస్టిక్ బాటిల్స్ రీ-సైక్లింగ్ కొరకు 10 నెంబర్ల రివర్సు వెండింగ్ మెషిన్లు ఏర్పాటు చేయుటకు అవసరమగు మొత్తము రూ.82,00,000/-లకు పరిపాలన అనుమతి కొరకు అటులనే సి.యస్.ఆర్ గ్రాంటుగా **పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్** వారి ద్వారా స్వీకరించుటకు అనుమతి కొరకు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE No.150357/2015)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పు ర ప రి పా ల నా శా ఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: 16-09-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

ది.11-09-2019 బుధవారం సాయంత్రం గం.04.00 లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ.

నకలు : అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.11-09-2019 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/15 | ఆమోదించడ మైనది. |
| 2/16 | ఆమోదించడమైనది. |
| 3/17 | ఆమోదించడమైనది. |
| 4/18 | ఆమోదించడమైనది. |
| 5/19 | ఆమోదించడమైనది. |
| 6/20 | రికార్డు చేయడమైనది. |
| 7/21 | ఆమోదించడమైనది. |
| 8/22 | ఆమోదించడమైనది. |
| 9/23 | ఆమోదించడమైనది. |
| 10/24 | ఆమోదించడమైనది. |
| 11/25 | ఆమోదించడమైనది. |
| 12/26 | ఆమోదించడమైనది. |
| 13/27 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 14/28 | ఆమోదించడమైనది. |
| 15/29 | ఆమోదించడమైనది. |

సం./- ఎ.ఎండి. ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

సం./- జి.చంద్రయ్య,
సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.